మరి మనకేం కావాలి!" అని వలవలా వాపోయింది. అంతలోనే చక్రవర్తి పరిచారకుడు దక్కడికి వచ్చి చక్రవర్తికి సమర్పించే మల్లెపూలింకా రాలేదేమని గద్దించి అడిగాడు.

ఆ ప్రశ్నతో తోటమాలి భార్య చాలా భయపడింది. తన సంతానం అందరినీ వెంట ధ్యమలన్నీ పెట్టుకొని వెంటనే చక్రవర్తి పోయింది.

మొట్టమొదటగా ఆమెకు చక్రవర్తి దర్శనం లభించలేదు. పరిచారకులెవరు ఆమెను లోపలికి పోనీయలేదు. కాని ఆమె వలవలా ఏడుస్తూ అక్కడే కూర్చుండిపోయింది. పిల్లలంతా ఆమె పరిస్థితి చూచి, కెంబులుచే పడిపోయి అదేపనిగా గోలపెట్టడం మొదలుపెట్టారు! కొంతసేపటికా రోదన సన్నిధికి వెళ్లి చక్రవర్తి శయనాగారందాకా వెళ్లిపోయాయి. ఆయనకిక ఆమెకు దర్శన మివ్వక తప్పలేదు.

చక్రవర్తి దర్శనం దొరకగానే తోటమాలి భార్య తన విషాదగాథ అంతా ఆయనకు వివరంగా తెలియజేసింది. "మహాప్రభూ! నా భర్త వట్టి అమాయకుడు! చాదస్తుడు. తన పూలమొక్కలు, పూలు తప్ప మరి వేరే ప్రపంచం ఏమీ ఎరగడు! జనం అంతా కేకలు వేసుకుంటూ ఆ సన్యాసిమహారాజు వెంటబడేసరికి మీకోసం కోసినపూవులన్నీ తీసుకుపోయి ఆయన పాదాలమీద కుమ్మరించాడు. చక్రవర్తికివ్వవలసిన పువ్వులు సన్యాసికిస్తే మన ప్రాణాలెగిరిపోతాయనీ, ఆపువ్వులలా పారబొయ్యవద్దనీ నేను కేకలు వేసుతూనే ఉన్నాను! అయితే ఆ వెర్రిబాగులవాడు నా మాటలు వినిపించుకుంటేనా? ఆ కోసిన పువ్వులు కాస్తీ ఆ సన్యాసిమహారాజు పాదాలమీద దిమ్మరించివచ్చాడు. నేనేం చెయ్యను బాబూ!"


చక్రవర్తికి గాథ వినేసరికి కొంచెం నవ్వే వచ్చింది! అయినా బింబిసారుడది పైకి వ్యక్తం కానీయలేదు. కొంచెం ఉసరుసలాడుతూ ఆమెతో ఇలాగన్నాడు:

"ఆఁ! తోటమాలి కంత ఓటి పొగరా? చక్రవర్తి కీయవలసిన పుష్పాలు సన్యాసి పాదాలమీద కుమ్మరిస్తాడా? వాడిసంగతి నేను కనుక్కుంటానులే! వలే నీవు, నీ పిల్లలకు భయమేమీ లేదులే! ఇంటికి వెళ్లిపో!"

ఆ మాటలు వినేసరికి ఆమెకు కొంత ఊరట కలిగింది గాని తన భర్తకేదో కీడు మూడనున్నదని భయపడింది. తిరిగి చక్రవర్తి కెదురుగా మోకరిల్లి "నాభర్త ఏమీ ఎరగని వట్టి వెర్రిబాగులవాడు బాబూ! ప్రభువులవారేలాగైనా కటాక్షించి రక్షించాలి!" అని విన్నవించి తొందరతొందరగా ఇంటికి వెళ్లిపోయింది. చక్రవర్తి సన్నిధికి వెళ్లి ప్రాణ


*ఉత్తమమైన
ఫొటోగ్రాఫీకి
కచ్చితమైన సాధనలు

అన్నిరకములైన ఫిల్ములతోను పరిశోధనలు జరిపిన తరువాత, ప్రతి ఫోటోగ్రాఫరుకి, తమ జీవితములో, అగ్ఫా ఫిల్ముయొక్క అనుగుణ్యముగా ఉత్కృష్టమైన స్వభావముపై దృఢవిశ్వాసము పొందగలిగే సమయమువచ్చినది. ప్రతికూల కాంతి పరిస్థితులలో సహితం, సుస్పష్టమైన చిత్రములను తప్పక చేకూర్చ గలిగే అత్యధిక గ్రాహణ శక్తిగలిగిన అగ్ఫా ఐసోపెన్ ఐయస్‌యస్ ఫిల్ము యీనాడు ప్రపంచమంతట పేరుపొందినది. దీనికింత అధిక వేగమున్నప్పటికి, ఆశ్చర్యకరమైన యెక్స్పోజరుకూడా దీనికి వుండుటవలన, యెక్స్పోజరు కొంచెము యెక్కువ, తక్కువ అయినప్పటికి ఫలితములో మాత్రము తేడావుండదు. దానియొక్క గ్రెయిన్ మామూలుగా అందముగా వుండును. మైదానములు, ఆటలు మొదలుకొని, యింటిలోపలిచిత్రరువులు, నైట్ షాట్స్‌వరకుగల అనేకరకములైన ఫోటోలు తీయుటకు యిది ఉపయోగమైన ఫిల్ము.




అగ్ఫా
ఐసోపెన్ ఐయస్‌యస్ ఫిల్ము

భారతదేశములో సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
అగ్ఫా ఇండియా (ప్రైవేట్ లిమిటెడ్)
బొంబే • న్యూ ఢిల్లీ • కలకత్తా • మద్రాస్

AGFA.514 TL

